మించుపల్లె—తెలుఁగుపొలుపు

పద్యకృతి

కృతికర్త:

నిడుదవోలు వేంకటరావు, ఎమ్. ఏ.,

ఆంధ్రోపన్యాసకుఁడు, మదరాసు విశ్వవిద్యాలయము

Price Rs. 1-4-0

చిత్తూరు : 'శ్రీరామ' ప్రెస్సున ముద్రితము.
P. I. C: Q. H. Ms. No. 460—17-2-1947.

వెల రూ. 1—0—0

మున్నుడి.

పండ్రెండేండ్లనాఁడు శ్రీగంటి సూర్యనారాయణశాస్త్రి గారు కల్యాణి సంక్రాంతిసంచికలో నిందుండి కొన్ని పద్యములఁ బ్రకటించిరి. నాల్గేండ్లక్రింద కాకినాడలో శ్రీ పీఠికాపుర మహారాజ కళాశాలా ప్రథమశాస్త్రపరీక్షావిద్యార్థులు నన్ను ప్రోత్సహించి, యిందుండి యేఁబదిపద్యములుగల కొంతభాగము పుస్తకముగఁ బ్రకటించి, యా ప్రతుల నన్నింటిని వ్యయించిరి. నాఁటినుండి యెందఱో దీనినంతటిని ముద్రింపఁగోరిరి. నేఁడు దీనిని పూర్తిగా ముద్రించి ప్రకటించుటకనుజ్ఞయిచ్చిన ప్రస్తుత మదరాసు విశ్వవిద్యాలయాధికారులకు నేనెంతయుఁ గృతజ్ఞుఁడను.


నిడుదవోలు వేంకటరావు, ఎమ్. ఏ.

తెలుఁగు పొలుపు.

కాచినవాఁడనో యొరులు కాలిడకుండ నెడందవాకిలిన్
చూచినవాఁడనో యెఱుక సోదన దీవియఁ బుట్టుగుట్టులన్
నేచినవాడనో తెలివి నించెడు వేలుపు బాసపోకడల్
ఏ చదువైన లేక తలయెత్తిన కైతకు నెట్టివేరకో !

మే ల్.

తెలుఁగు పొలుపు.



1. తె లుఁ గు త ల్లి.

ఉ. తీపను తీయముం గలుగు తేట తెనుంగను పాలువోసినన్
కూరిన కూర్మిఁ గన్నకొడుకుం బలె పెంచిన తెన్గుతల్లినిన్
గారవ మారఁగా నెడఁద గద్దియ నొల్పిన మిన్కుఁ బూలకై
వారక మొనర్పు కైతకద లాంకతి నిచ్చెద నింపు వేడుకన్. 1

ఉ. కానఁగరాని పేర్మిఁ దన కమ్మని పాలను పొంగరించి పూఁ
దేనియ యుగ్గుఁ బట్టి తమిదీరఁగ జాజుల తొట్లఁ బెట్టి జో
జో ననుఁ గన్న తండ్రి యని జోడగు కోయిల పాటపాడుచున్
బ్రౌనయి పెంచు నా తెనుఁగుతల్లినిఁ గొల్చెద నెల్ల వేళలన్.2

ఉ. ఏయమఁ జూడఁగాఁ దలఁపు లెక్కటి చిక్కులదారి నేఁగఁగా
నాయన! రార! తొల్లినుడి వంటులు పొంటులుఁ గల్గుప్రాఁబడిన్
బోయితి వంచు క్రొం దెనుఁగు బువ్వను కబ్బపు పైఁడిగిన్నెలో
నే యమఁ బెట్టు నాయమకు నింతల నంతలఁ గేల్మొగిడ్చెదన్.

ఉ. వ్రా యలవెల్లఁ బండికయి వ్రాలఁగ, నేరుపు మాన్పు పోకడల్
వా యలవెల్ల నిండి దయివాఱఁగ, మేటి తలంపు రాసులన్
తీయని వాకిళుల్ వెలికిఁ దీసి యొసంగిన తెల్గుతల్లినిన్
తీయని కైత కానికలఁ దేపకుఁ దేపకుఁ దెచ్చి మ్రొక్కెదన్.4

చ. ఒడలి కుదుళ్ళలోన ననలొత్తిన పెన్నుసురైన మొల్క దా
కడకువ నెండ సీతునను గాలిని చూపులసోఁకులందు నా
నిడుమలఁ జెందకుండ తమినేచి తనర్పఁగ, పూలుపిండియల్
పొడముఁగ మ్రాని గట్టితనముం గనఁజేసెడు తెల్గుతల్లియున్.

చ. నెనసిన కూర్మిచేఁ జెమరు నెత్తురుఁగా నొడలెల్ల కన్నులై
యొనయఁగ, పెంపుసేయ నొడలెల్లను చేఁతలుఁగాఁగ, పేర్మిమై
నెనసిన యట్లు నిల్వ నొడలెల్ల నెడందఁగఁ దోఁపఁజేయు నా
యనుఁగు తెనుంగుతల్లి తనియం గని సేయుత తెల్గువారినిన్.

తెలుఁగు కైసరి.

చ. ఎడములనాఁగి, సూదిమొనకించుక చోటిడరాక, యొక్కటన్
కడలకు నొత్తి, గాలివలె కంటికి నందక, మింటిపోలికన్
నిడివి వెడల్పులేని యొకనిండుతనర్పున నొప్పువేలుపుం
బొడవు తెలుంగునట్టి నెఱపోఁడిమిఁ దెల్పిరి తెల్గుకైసరుల్. 7

చ. పలుకులఁ జెప్పి, చేతలనుఁ బట్టి, తలంపుల నిల్వరింపఁగాఁ
గొలఁదికి మీఱునట్టి వెలుఁగుం బొడవెల్ల తెనుంగుమాటలోఁ
గొలఁదికిఁ దెచ్చి మింటి మఱుగుం గల వేలుపు చేఁతలన్నియున్
గలుగఁగఁ జేసి రీ తెనుఁగుఁ గబ్బపుటద్దమునందు కైసరుల్. 8

ఉ. లోచన వందు చూపులకు లోవెలిఁ గానని వెల్గుదీవియన్
వాచను వందగాఁ దెలుఁగు వాకిట నెత్తినవారు, కబ్బముల్
వాచవి తేనెచే నెఱుక పల్లియఁ బూచిన పూవుబెత్తులన్
దూచినవారు, పల్కు చెలినోములపంటలు, తెల్గుకైసరుల్. 9

ఉ. కో యనుపాఁటకుండి తన క్రొంజవ్వ లెస్సగు కొల్లఁగాఁ గమా
కో యన కైత క్రొన్ననలకు న్నెలవై నెలమావిగున్నపై
కోయిల కైసరుల్ చివురు కుత్తుక నొత్తుచుఁ బాడి రింపుగా
తీయన తీయనై వలపు దేనియ లూఱు తెనుంగుతోఁటలోన్.

ఉ. ప్రాఁతయుఁ గ్రొత్త మేలి [illegible] కొల్పఁబోఁతఁ గాఁ
చేతలలోన క్రొమ్మెఱుఁగు చేతలు నించినవారు, మోముపై
వ్రాఁతలలోన గల్గు నెఱవంకలు దిద్దినవారు, పుట్టుతోల్
కూఁతకు నూఁతలై సుతిసెఁ గూర్చెడువారు తెనుంగుకైసరుల్.

ఉ. ఊపిరితిత్తిచే నుడువు లూఁదినవారలు, మింటి యింటికిన్.
దాపున నిల్వఁగాఁ దలఁపు దాపును బెట్టినవారు, దెంపపుం
దోపిడి కాని తుందుడుకుఁ దూల్చినవారలు; నెంప ప్రోవులో
చేపినవారు, కూరుముల చిక్కనిపాలను తెల్గుకైసరుల్. 12

చ. మినుకు మినుక్కురంచు కొడిమిక్కిలి గట్టుచు, మేనికోటిలో
కునుకు చెడందకుంచియనుఁ గూర్చినమాసియ బాఱుబొట్టులన్
మనుగడ జోతి డాలెగసనం జనఁ ద్రోసిరి సిందు గొల్లఁగా
మనుగడ పొత్తమెల్ల పలుమాఱులు విప్పిరి తెల్గుకైసరుల్.

ఉ. కల్ల నిజంబుగాఁగఁ గనుకట్టుచు, తొమ్మిది చిల్లిబొందిలో
కల్లడిగాఁగ నించి తమకం బనునీటిని, మేనిచేనిలో
పొల్లలడంచి, పెన్నుసురుప్రోవులనూర్చుచు, మాఱురూపులై
చెల్లని నాణెముల్ తిరుగఁ జెల్లఁగఁ జేసిరి తెల్గుకైసరుల్. 14

చ. కుమరుగ మింటి వీదియరుగుం బడి వేలుపు టొజ్జసజ్జలన్
కొదవడకుండగా నొడలికూర్పగుపొత్తము నెల్లచక్కఁగాఁ

జగతిని కెక్కఁ జెప్ప గెంపు ఘాయల పాయలు వాఱునట్లుఁగా
నెవనికిఁ జూపఁ బసిమల నత్తినవారు తెలుంగు కైసరుల్. 15

ఉ. కుత్తుకఁ గొట్టి యెంచి మెఱుఁగు మోడఁ గూర్చినవానిఁ జూడరండటం
మత్తుల మొత్తపున్ తెలుఁగులో త్తఁగఁ జూపుచు తెల్గు కైసరుల్
కుత్తపుఁ గట్టినే నొడలి కూర్పుఁగల్గిన నూఱు రేకులన్
చిత్రపుఁ జెల్వ నమ్ముకొను చెన్నుఁ దలిర్ప దెనుంగు టంగడిన్.

ఉ. చిత్రపుఁ జెల్వ ప్రాకి రజ చేతను కన్నులు గల్గునట్లుగా
నుత్తుల నెల్లఁ జెప్పి రస ముప్పు యనంబుగ, పూలపాన్పులన్
కత్తులు బోయు బ్రోవ నటింపఁ గనఁ జేసి తెనుంగు చేతిచే
పొత్తుల వానికిన్ ప్రకృతపు రూపులు గూర్చిరి తెల్గు కైసరుల్.

ఉ. ఒంటుని నింపు వంపు నెఱరోత్తుల నాడెడి కూర్మి యాటలో
జంటతెరంపు పంచటాల జాజీనసొమ్ము మెఱుంగు వెట్టుచున్
కంటు నటంబు వోవంగ జగాడిగితో కడవన్నె దెప్పుచున్
దంటలుగాఁగ నీ తెనుఁగు నాఁటను నిల్పిరి తెల్గు కైసరుల్. 18

ఉ. మున్నడి వెంపు వెల్ల మునుమున్నడి వోవని వేల్పుబాసలో
వన్నెల చిన్నెలం తెలుఁగు వాడికిఁ గాఁగ నొసర్చి రింపుగా
క్రొన్నెలఁ గొత్త చేన నొడఁగూర్చినవారలు మేలి కెల్వ చే
కన్నడ గింపు వాని నెద కన్నడిఁ జూపిరి తెల్గు కైసరుల్. 19

చ. బ్రదుకను నెత్తపుం బలకపై తగుసారె లాడఁగ్ల వాకిళుల్
గడియఁగ వన్నెపు వన్నెయలుగా నొడఁగూర్చి రెండు నట్టులున్
పదిపదులైన పెన్నుసుడు పందెము లాడుచు, మేనిపీఁటపై
పచిఁపుజూద మాడు పరిపాటిని దెల్పిరి తెల్గు కైసరుల్. 20

చ. వలపులు నించునట్లు పలుకన్ వెదఁజల్లెడు కందువెన్నెలన్
వలపులు నించి మేనిపొలుపంబుఁ గొన్నెర లొప్పునట్లుగా
నిలుకడఁగల్గి క్రొమ్మెఱుఁగు నేలయి న్నదయాడునట్లుగా
తెలుఁగునఁ చాటుకైతలను దీర్చినవారు తెలుంగుకైసరుల్.

చ. ముకుళగఁకమ్మతావులుగ ముల్గొన కావ్యరసంబు చిప్పి, లేఁ
బొరలను ముద్దువెట్టి యొడ పుష్పవిశాలిచి తేఁకెన్నెకున్
మెరవడి నెల్ల సించి మెలమెల్లఁగ నెల్లర మేలుకొల్పు తె
మ్మెరలు తెలుంగుతోఁట నెలయింపుఁగ నించిరి తెల్గుకైసరుల్.

చ. దిరిసెన పూలపానుపుఁగ, తేనియ వాఁగుగ, మించు చల్వరా
యరఁగుగ, పేర్మి యూటలనుఁ గట్టిన కొలనుగాఁగ, కబ్బపుం
సిరిజవరాలి సోయగపు చిన్నెలకు న్నెలవైనయట్టుగా
యరలఁగఁజేసి రితెనుగుసంమున కైతల తెల్గుకైసరుల్. 23

ఉ. సొన్నపువన్నెదిన్నియల చుక్కలపూఁబొదరింటిలోపలన్
కన్నె మెఱుంగుటల్లికల గట్టితనంబున మించు త్రాళ్ళచే
క్రొన్నెలవంకకొమ్ములను గూర్చిన యుయ్యెలలోన మించు చా
ల్గొన్న తెఱుంగుతోతళుతళుక్కని యూఁగెడు తెల్గుకైసరుల్.

సీ. ఆనక వేలుపుందేనియ తరితీపు
చవి యిట్టిదని చెప్పఁజాలువారు
అంటక తొలుకారు టందంపు క్రొమ్మించు
తళు కిట్టిద యటంచుఁ దెలుపువారు
చూడక యెల్లరఁ జొక్కించుచుఁడు మించు
సొగ సిట్టిద యటంచు జూపువారు

వినకయ చనలేటి వెల్లువలోపలి
        జలజల యుఱివురుఁ దెలుపువారు
మూఁడురూపుల మొదలైన మొదటిరూపు
వలఁకువలు మించ నెదయును పలకమీఁద
చిత్తరువువ్రాయు వన్నువచేవవారు
తెనుఁగు కైసరులను తలఁపునకుఁ దెత్తు. 25

సీ. పిలుపఁగట్టినవారు వేల్పుటింగళ్లలో
        నిలవైన తొమ్మిది నెలలపంట
వెలుఁగఁ జేసినవారు పినుపీటివీధిలో
        కబ్బపు లసియెడికాగడాల
అలుఁగఁదీసినవారు తఱచైనకైతనా
        దలరుగుగందంబు తలపుసాన
మెఱుఁగుఁబెట్టినవారు మేలు వేలుపుసొమ్ము
        తరకటింపుల మేలి యొరయికలను
అలఁతి వలఁతిఁగ, నిందునందులను, లోన
వెలిని బయలున నెక్కటి వెలుఁగు నెల్ల
పలుకులో నిల్వరింపఁగ వలఁతులైన
తెలుఁగుకైసరులను తలపులకుఁ దెత్తు. 26

సీ. ఆణిముత్యాలతో నల వేల్పు తేనెతో
        మంచుతో, మేటిరాయంచతోడ
పాలతో, పెన్నగరాలతో, వెన్నెల
        జాలుతో క్రొన్నెలరాలతోడ

చుక్కతో, కపురంపుముక్కతో, జేజేల
యిక్కతో, మంచుఁచక్కితోడ
నవ్వుతో, విరిమల్లెపువ్వుతో, తెఱగంటి
బువ్వతో పలుకుల యవ్వతోడ
సిఱితోడను పాలమున్నీటితోడ
వెండితోడను, నలవెండికొండతోడ
తెలుపుగలవాని నెల్లను గలయఁగూర్చి
తెలుఁగుకైపరి తనపేరు తెలుపుకొనును. 27

తెనుఁగు కబ్బము.

సీ. నిండువెన్నెల తెలినిగ్గంత యొక్కచో
కరువునఁ జోసెడు గట్టితనము
పాలమున్నీటిపైఁ బడునలలను దెచ్చి
గండరు వొనరించు నిండుదనము
పలువన్నెరూపురేకల నుట్టిపడునట్లు
చిత్తరువులు వ్రాయు చేవఁదనము
విన్నువాఁకఁ జెలంగు పెన్నురువంతయు
నొక్కరూపునఁ జేర్చు నొఱపుఁదనము
చూచినదియెల్ల నొకక్రొత్తసొగసుఁదోప
చూడనిది యట్లు చూపెడు నూటివనము
తెనుఁగుమాటల నిమిడించు తెఱవుగనిన
కైసరులకబ్బములు తొల్లి వాసి గాంచె. 28

చ. జిలిబిలినేఁత లొంటికడుసిగ్గులు తగ్గులు పేరజంపుట
గ్గలికలు, పింతపింత నెఱిగారవముల్, నెఱజవ్వనంబునన్
కులుకు మెఱుంగుఁజూపుతళుకుల్ బెళుకారతెలుంగుకబ్బముల్
పొలపములైనక్రొత్తవలపుల్ తలఁపుల్ సొలపుల్ వెలార్చెడిన్.

క. నుడులకొడంగును, నడకల
యొడికము, నడినడితఱంబు నుడివోవనికా
ర్పడరించు చదువ్రచదురును
కడివోవని తలఁపు తెలుఁగు గబ్బపుఁదొడవుల్. 30

ఉ. ఏను తెఱుఁగు టించుటకు నెక్కటి తీపులు, రెండునాల్గురా
దేనియ లెల్లఁబట్టి పడఁ దేర్పులు, కమ్మని యూర్పుదావికిన్
పూనకముల్ తెలుంగు పొలుపుంగలగబ్బము లెల్లయొప్పెడిన్
జానగుపల్కు చాన యరజాఱుసిగన్ విరజాజిపూవులై. 31

ఉ. గాణలు కైసరుల్ తెనుఁగుకైతల తీవెలసూటి మీటుచో
గ్రేణి యొనర్చుచుం బలుకరింపుచు నుండు తెనుంగుకిన్నరల్
రాణఁ దలిర్ప, పల్కుజవరాలి మెఱుంగు తుఱంగలించునో
డ్డాణపుపైఁడిమువ్వఁగడల్కొను మవ్వములై నసవ్వడుల్,

ఉ. ఆణిమెఱుంగులా తెలుఁగుటందపుప్రాలను గ్రాలుజిల్గులన్
పోణిమి మీఱఁగాఁ దలఁపుబొందున, గంటపుసూదికుట్టుచే
రాణను పల్కులేమ తెలిరంగు సురంగు చెఱంగునందు సూ
యాణముగాఁగఁ గబ్బముల నాదట నల్లిరి తెల్గుకైసరుల్. 33

ఉ. అందము చందముంగలుగు నచ్చతెనుంగు బెలుంగులింపగున్
చెందవ విందుకందు తొలిచిందినచిందులు పల్కులేమకున్

ఖండము కండము లేని తళుకుండనమందిన కుందనంబునా
సందియలాదు పొందికల సందిన దందడమైన సందడుల్. 34

ఉ. నాలుగు త్రోవలైన పదునాలుగువిద్దెల పూవుఁదోఁటలో
వేలుపు బొంచెన్నెల జనించెను దోరపుజంప్లు, మేల్పువల్
జాలయినట్టి కప్పురపు జక్కటి వెన్నెల కెంపుఁగుప్పటుల్
వేలుపుబాస పాల్కడలి వెన్నలుగావా కలంచి చూడఁగన్.

చ. నెఱతన మొప్పగాఁ మనికి నిండుదనంబును మాపుకోపులన్
కళ విడిపోవఁగాఁ దెఱఁగు గప్పుపుటద్దమునందు చూపుచున్
తెఱపి యొకింత లేని విఁడుతెన్నున చుక్కల లెక్క వెట్టెడిన్
ఎఱుకువమీఁదగాక తలమే తెలియంగ తెలుంగుకైసరిన్. 36

క. చవిలేని బ్రదిమిపండ్లను
చవు లూరెడునట్లు చేసి జగమంగడిలోఁ
తపినవెలజాడ గనఁగా
కవి చేసెడు గాదె తెలుఁగుకైసరి యొప్పుడన్. 37

తెనుఁగు బాస.

సీ. తీరుతీయంబులై తేటతెల్లంబులై
చెలువాఱునట్టి పల్కులమఱుంగు
ఆణిముత్తెంబులై యుపరంజిమువ్వలై
కనుపట్టువ్రాల చొక్కపు మెఱుంగు
ఉడివోనినుడువులై కడివోనితలఁపులై
పోడిమి మించు కూర్పుల తెఱంగు

చదువుల కుదురులై చదురుల కిరవులై
పాటిల్లు తొంటికబ్బపు హొఱంగు
పుట్టజేసినయ పోలిక నిట్టలంపుఁ
దీపఁదనమున బాసలదేటు గనక
నాఁటుపలుకులలోపల నాడెమైన
తెనుఁగుబాసయు మాకెల్ల తెలివు నించు. 38

గీ. తినుసులందెల్ల మిగుల మెత్తనివి పూలు
పూల మెత్తందిరిసెనపూవు జాతి
దిరిసెనముకన్న మెత్తన తెనుఁగుబాస
తావి యుదిగాదె మెత్తని తావులకును. 39

తెనుఁగు కైత.

సీ. చదివినకొలఁదియుఁ జవులూఱఁజేసెడు
పలుకుచే జెట్టుపీనులకు విందు
నాఁటినకొలఁదియు నాటలకూరుపు
నొడలగగుర్పాటు నొదవఁజేయు
తెలిసినకొలఁదియు తెలివి వెల్గును నించి
మఱుకువ చీకటిమాయఁ జేయు
తఱచినకొలఁదియు. దలఁపుతీపుల నించి
హాయిదా నెదకుఁ జెంపారఁజేయు
వెన్నెలం దేల్చినట్టుల, విన్నవాఁక
నీట వ్రాల్చినయట్లు, పన్నీరుజల్లి
కప్పురము గప్పినట్టుల, గడనమీఱు
తీఁగల్గిన దొకటి మా తెలుఁగుకైత. 40

మించుపల్లె



ఆ. వె. అరఁగ నరఁగ నొక్కయగ్రహారంబులో
బాపఁ డొకఁడు లేమి బాపుకొనఁగ
నేస్గు నాశ్రయించి యేనుఁ గెక్కినయంత
సిరినిఁ బొందె దానిఁ జెప్ప వాఁడ. 1

ఉ. శ్రీరమణీయమై పుడమిచేడియ వాల్చినయాణిముత్తెపుం
జేరునఁ గళింగమునఁ జేరఁ జెంపగు లాంగలీనదీ
తీరమునందులం దనివితీరని సుందరకుం బనమ్ముచిం
తారహితంబు పల్లె జనితాజనతాదురితాపహారమై. 2

చ. సరములఁ గూర్చుముత్తియపుఁజాలులలీలగృహంబులన్నియున్
దిరుగులు లేక నేకగతి తిన్నఁగ కన్గవచూపుమేరఁగాన్
సరి సిరుప్రక్క కాల్నడలు చక్కసిదారపుఁ బోగులౌటచేఁ
బరగును మించుపల్లె యలపంపవలంతి లలంతిపోలికన్.

ఉ. శ్రీకరసితోపమాన, సరుశీతలతాలఘుతాచ్ఛతాగుణో
దారయు నైన వారిఁ జెలువందులమిన్నులు దర్శినట్లుగన్
తీరము సంపె యొప్పు నవనీసతిమాతయుఁబోలె జీవనా
ధారము గాగ పల్లె కమృతంబు ఘటంబుల నించెనోయన్. 4

చ. తెఁ... సారిగోడలును తీర్చినమిద్దెలు, రచ్చపట్టు, పం
చలును నిగారముంగలుగు నల్పుమెఱుంగు టరంగులిండ్లలో

మించునట్లై

కులపతిప్రాజకుం దలఁచి కోటయుఁ గోష్ఠములాలమందలన్
కలిమి నెలంత కాపురముఁ గాఁగను పట్టుగృహంబుఁ జెప్పఁగన్.

క. గాదెయు బోదెయు గోదెయు
వేదనినాదంబు హోమవేదిక యావుం
బూదయు, పాడును, బాదుక
లేదని కన్పట్టుగృహము లేదచ్చోటన్. 6

క. నీరామసికామెత్తై
గారామున పెంపుగనిన కల్పకతరులై
ఆరామ వృక్షములు నీ
తారామనుఁగోడ కన్నుఁదమ్ములపిండై. 7

క. వలరాచవారిధనుశర
ములకన్నైనలకును నిదియ మునుమనఁ జెఱకుల్
దలిరులు, తుమ్మెద తెనగొనఁ
బొలముల నెలమావులందు బూవుందోఁటన్. 8

క. ఊరికి నీశాన్యంబున
గౌరీశ్వరునాలయంబు గన్పట్టును బి
ల్వారామమధ్యమున నిర
వీరనాగలింగ పుష్ప వితతులకిరవై. 9

గీ. అగ్రహారంబు నైరతి నలరుచుండు
సర్వతోముఖయాజియజ్ఞస్థలంబు
దక్షిణంబున పృథుపింబగ్రుకవాటి
గ్రామదేవత పోలమ్మ కాపురంబు. 10

గీ. రాచ పెన్బాటప్రక్కను రాశివేసి
గ[illegible] [illegible]ను కంటినవచ్చు గాయు
చే[illegible] [illegible] వప్పు [illegible]గడబుగను
గాడిలోఁగిలి [illegible] [illegible]. 11

క. [illegible]
[illegible] బహుప్రచిరె [illegible] జూపెన్
[illegible] [illegible]
[illegible] ముడిదాగమొంబ గుండము తెరువన్. 12

గీ. పైనగుల కిన్నె[illegible] కలుపు[illegible]
పెరలలోఁ [illegible] [illegible] [illegible] చేను
రంగ, బచ్చలి, సీటుంగలుసు, చేమ
పండు[illegible] దుంపకూర మక్కలు మెండు. 13

గీ. [illegible] బీర పొట్ల యూఁగాకరయును
దొండ మూదొండ నేదొండ మెండుకొనఁగ
[illegible] [illegible]రకంబులు, తోటకూర
యా[illegible]కములు నచ్చుట నలరుచుండు. 14

గీ. పెరట గృహాంత్ర నీరాడఁ బెట్టినట్టి
ముడుపు నానుచాయపసుపు చేముద్దలనఁగ
మూల [illegible] చెంగిటి గోల[illegible]
నిమ్మలును దబ్బ[illegible]ను [illegible]యుండు. 15

గీ. అనలఁ గొమ్మలం జెలువారు పాదు
లలముకొనియున్న పందిళ్ల చలువనీడ

మిం చు ప ల్లె

ప్రొద్దుపొడిచినతోడనే నద్దిగూడు
గుడిచి యాట్లాడుదురు బాలకులు సతమ్ము 16

ఉ. ప్రొద్దున పాలనుం బిదికి బూదలనమ్మలకప్పఁజెప్పి నే
చద్దుల మెక్కి పచ్చికలజాయల సొమ్ములమేఁపునం బులుం
బొద్దులు గట్టి నెత్తినిడి ప్రొద్దటు వ్రాలకమున్న గోవులన్
దద్దయు తోడి తెత్తురు ముదంబున నచ్చటి యాలకాఁపరుల్.

ఆ. వె. తలకు చుట్టుగుడ్డ, మొల గోచి, యొంటుట్టు
చెప్పు, పెద్ద బాణచేతికఱ్ఱ
మంటికడవ, నులకమంచంబు, పూరిల్లు
నూరిగామనట్టి బారిక కఱు. 18

గీ. అప్పు సేతలు చేయమి, గొప్పకొఱకు
తప్పుదారులు ద్రొక్కమి, ముప్పుతఱిని
త్రిప్పటలు లేనిమనుగడ కొప్పుజనుల
కుప్పతోఁగూడ తొమ్మిదియుండు నచట 19

సీ. అరుణోదయంపు బంగరుచాయపసుపు మై
నిగ్గుల కొకవింత నీటుగూర్ప
మెఱుఁగు లీనంగ దోమినరాగిబిందియు
భుజహేమలతికకుఁ బూవుఁగాఁగ
కైవంపునున్న నీర్కావిమడుంగులు
చేదమ్మి కొకవింత చెలువ మెసఁగ
ఒడలంట బిగిగట్టు తడిబట్ట నెమ్మేని
పొంకంబు బింకంబు పొలుపుఁదెలుప

పసుపు పారాణిపాదముల్ పల్లవింప
నడుము లల్లాడ నొయ్యారి నడకతోడ
జలముఁ దెత్తురు పంచయజ్ఞముల కపుడె
తలిరుపాయంపుబోఁడిమి పద్మములు పతమ్ము 20

గీ. తెల్లకాటుకఁ బొట్టిక ల్లబొట్లు
వెల్లిప్రొంతల నెఱుఁగరు వెలఁదు లపుడు
మిసమిసల నీరు మైఁజిగి మెసక మెసఁగఁ
జపను మించెను సుమఁజాయ పసుపుగాక 21

ఆ. వె. వింత యంచు కోడలు వెల్లడి యగునంచు
జిలుఁగు వలువ లెఱుఁగ రలనుబోండ్లు
పడుగు పేక గంజిపదనిడ తెలుపగు
గుడ్డయంచు ముతుకకోకగాక 22

ఆ. పుట్టునాటి చెలువు యొట్టిపడినయట్లు
కట్టు బొట్టు జుట్టు గడనమీఱ
పుట్టినింట కాలు మెట్టినయింటను
గుట్టు మట్టు మీఱ కొమిరె లుంద్రు. 23

ఆ. వె. ఒడలు నిండబట్ట, మెడనిండ నగలును
కడుపునిండ పిల్ల కలిమిగలిగి
మొగము నిండ పసుపు ముతుక కుంకుమబొట్టు
ఇల్లునిండు నైదువెల్లనిండు. 24

సీ. ముడి ముచ్చటలు వాలుజడలతీరులు లేని
నడుపాపటలచుట్టు జడలబలువు

సిం హ ర త్తె

గోడ్రేకే మెదపుల గోవలఁజేరిచిన్నట్టి
మైన ... కాటుకలవలవు
ఎడదేక, ఒకటిగోక, మొగట్టు మడిచట్టు
పైకిదే మోమెదేకట్టు బిగువు
కొప్పులొంకు లకొంప్పు కొంగు దేర్పుల
నెదమనైఁటుఁచీర నెసగు మురువు
గీ. ఒప్పు నొసట్ల నొయ్యార మొప్పు నడవు
లెమ్మ తెమ్మని మాటల తీఁగవు
గిలుకు గిలుకను కాలి యందెలయు లీవు
తెలుఁగు నాఁడు నాకన్నై చెలువ చెలువు 25

గీ. పాతపేలఁ గల్గు మేలిదంపకప్పుఁ బ్రాలు
చేతిమీఁద చుఱుక్కను నేతిజాలు
చేసినను చల్లఁజేయు మజ్జిగలు, పాలు
ప్రాఁతగా నిచ్చు నాలుగా పల్లెపాలు. 26

గీ. అడుగడుగునకు నోగిర మెడముగాఁగ
నుడుకగు కషాయపానీయ మొదవ దచట
వేయనైన ద్రవ్యమున వెన్నఁ దీయఁదీయఁ
దీయనైనట్టి మజ్జిగ తేటగాక. 27

గీ. ఒడలుచెమ్మి గడన రొమ్మను కడకుఁ దెచ్చు
నుడుకు నీరంపు వింత త్రాగుడులు లేవు
మల్లెపూవట్ల మొల్లమై చల్ల నగుచు
తెల్ల నైనట్టి తరవాణి తేటగాక. 28

గీ. లోన సీతును పైవేఁడి మూసుకతన
మంచువేసవి నైనను ముంచునీరు
మధ్యమధ్యపానీయంబు మూలుకొనక
కడితఱిని గొనకనుకిసిదుగానిజనులు 29

ఆ. వేళపాళ, పిలుచాలు లే కిప్పమై
కొనఁగఁ దినఁగఁ ద్రాగ నవుపుగాఁగఁ
జేర నవటలేవు చిఱితిండియుంగళ్లు
రంగునీటిసమ్ము నంగడులును 30

ఆ. ఉడుపుపైని యుడుపు, యుడుపులో నుడుపును
మెడల, నోడల, తొడల, నడుగులకును
తొడుగు లంటి యుండు తొడుగు లచ్చట లేవు
కడకు నెండవేఁడి నుడికిపోవ 31

ఆ. తలకు నెండతఱిని తడి యంగవస్త్రంబు
చలికి జమిలినేత జంటబట్ట
మొలకు నేడుమూర్ల ముతుకపంచెల చాపు
గలుగఁ జాలు జన్నిగట్టులకును 32

క. మడిప్రత్తి నిడిచి కదురున
వడికిన రాటంపునూలు పదనిడియల వ్రే
క్కడుపలక నేతబట్టల
పొడమించుచు కట్టువారు పుణ్యులు గారే 33

గీ. మిట్టుపల్లంబులో తలమీఁదిజుట్టు
మిగులఁ గాఁగ త్తిరించిన మీసకట్టు

పెం చు క ట్లై

ఆపదగాఁ బోషగింపని యట్టిబొట్టు
గడనచేయునె బ్రాహ్మణగౌరవంబు 34

సీ. ఒక్కపెట్టున కుండలములలో బంగారు
చల్లఁగా లాఁగు కంసాలి యొకఁడు
మక్కువెట్టున మంచిమానిచేవను రూప
దంచెడకట్టి వడ్రంగి యొకఁడు
తుక్కువెట్టున మంచిదూదిగాఁ బజపురు
కిర్రపు కట్టిదూదేకుఁ డొకఁడు
ముక్కువెట్టున చర్మమును నెల్ల లాఁగి చె
ప్పులు చేయుగొడారి యొకఁడు

రొక్కమున కయి నాలుక టక్కువెట్టి
నిక్కమును దాచు సాకిరి యొక్కరుండు
లెక్కకైనను నాయూర లేఁడు దాన
నక్కపై చేయినిడి ప్రజ పాయఁ గంద్రు. 35

సీ. చేతిజిడ్డంటిన చెల్ల దీరూపాయి
నోటు నాకేలని నూనెవాఁడు
మడిచికట్టిన చిర్గి మాఱదీ రూపాయి
కాకితం బేమని కల్లువాఁడు
కరవాక కోమటి కట్టు కోఁడీబొమ్మ
చీటి నాకేలని సేద్యగాఁడు
'నగమ్మకై పనిచేసినాను యీముద్దర
బొమ్మ నాకేలని పూటకూలి

కాగితమె గాని రూపాయి కళ్లబడదు
చేయనిక వెచ్చమనుచు మా నాయనమ్మ
యనెడు మాటలు వినఁగరా నచట, విన్న
కంగుకంగను బరువు రొక్కంబుధ్వనులె. 36

గీ. కల్లరికి పుల్లరికి గల్గు నల్లదులును
అంగడినిగల్గు చాకలి మంగలియును
ముంగురులుగల్గు బాపన మొగముసిరులు
మందునకు నైన నాపల్లెయందు లేవు. 37

గీ. పచ్చికసు పల్లమును మాసుపత్రి వసయు
దుంపరాష్ట్రము మొదలి వస్తువులు ప్రోది
గల కుదుళ్లను ముసలమ్మ లెలమిఁ బెంత్రు
పాలపాపల కుపయోగపడు నటంచు. 38

గీ. ఎడము లేనట్టి కాన్పు లేఁటేట గలుగ
కడుపుతీపిని కడివోని గారవమున
కడవటను బెంచుటే గాని కాన్పు మగిడి
యుడుగుతీరు తెలియంగనియువిద లచట. 39

గీ. కడుపు నిండఁగఁ గలుగు దంపుడుల ప్రాలు
ఒడలు నిండంగఁ జాలెడు వడకునూలు
కడవలకు నిండఁగలుగు మీఁగడలపాలు
కడగలుగు పల్లె మనుగడ గనుటె చాలు. 40

గీ. "చదువుసాములు గలిగిన బెదరులేదు
కదురు కవ్వంబు దిరిగిన కఱవులేదు

మించు పల్లె

కుడుప కూరిమి గలిగిన కొదువలేదు
పడుగు పేకలైన నెన్నఁడు భయము లేదు”. 41

గీ. అనెడు మాటలకా పల్లెయందు గలుగు
ప్రజలజీవితసరణి యర్థంబుఁ దెల్పు
దోరసిని గంటమును నొకేతీరుగాఁగ
నడపు నప్పనమంత్రి యున్నట్టికతన. 42

ద్విపద. ఆపల్లె యొకటి యగ్రహార మాకథను
ఈపైని వినిచెద నింపుగా వినుఁడు. 43

క. బడిపాఁడు, గడిపేఁడం
గడికోపటి మడిని కాపు గలిగెడి తోలిక
ట్టడిచేఁతల నడకలచే
నడరించుంగాదె యగ్రహారం బెపుడున్. 44

క. అడిత్రావుడైనస్త్రీఅవల
యొడనైనను, కీర్తి నెంటు నెడరున నిడుముల్
ఒడుదోడుకులేని మనుగడ
నడరించుంగాదె యగ్రహారం బెపుడున్. 45

క. తెలిసీరను, తలిరాకును
వలితెమ్మెర లెలరుపలువ వలసిన కుడుపుల్
తెలినుడులును, తొలినుడునులును
నలరించుంగాదె యగ్రహారం బెపుడున్. 46

క. ఆడలడివో కడుమే లం
దెడు నాబారాబలావతీ పద్ధతినిన్

మడి, గుడి, బడి, గడి, సంగడి,
సదరంగాఁజేయు నగ్రహారం బెపుడున్. 47

ఆ. పుట్టుపెంపు మాపి పెట్టుపోఁతలపెంపు
పట్టణమున గుట్టుమట్టు చెఱచి
మట్టమునకుఁ బెచ్చు మనుగడ గలుగు దుః
ఖంబులేని యగ్రహార మలరు. 48

౨

సీ. ఆ యపకరమున బ్రాహ్మల నాయవార
మెత్తి పంచాంగమును జెప్పి, యెట్టులెటులొ
నాలుబిడ్డలపోషణ కలుగనడుచు
లేమి జీవించు నొక్కఁడు సోమశర్మ. 1

క. రోకలిమియు, ఛేకలిమియు
వాకలిమియు లేనియట్టివాఁ డగుట నతం
డే కలిమికి లెఱుంగక
పైకొలఁదుల పొంతఁ బోక బ్రదిమిం గనుచున్. 2

గీ. ఆయవార మడియ యాదరువైనను
పంచభిక్షుఁ దుష్టి నించుచుండు
పిలిచి, యాదరమునఁ బెట్టు, వలసినంత
కంటె హెచ్చుగాఁగ నతఁడు గొనఁడు. 3

ఉ. ద్వారమునందు కన్పడినయంతనె లోఁగిలివారు బియ్యమో
పూరయొ, కాయొ, పండొ, తమకుం గలదానిని యాయ
వారమున్, కూరిమిఁబెట్ట దానిఁ గయికొంచును నింటికిఁ

దెచ్చి యిచ్చి సంసారము నీఁదు; పేదఱిమిచాయల నించెడు
పూరి యింటిలోన్.

చ. తడఁబడకుండఁగా నొరుల తప్పులొ, యొప్పులొ గ్రుక్కఁ
ద్రిప్పకే, బడబడ వాగలేఁ డీతను పైకి పటారము లో
లొటారమౌ, వెడవెడ మాఱువేసముల వేయఁగలేఁ; డీత
మాటలాడుచో, మృదుత లెఱుంగలేఁ; డెటుల మన్నన జెం
దెడు బ్రాహ్మణుం డిలన్? 5

గీ. కష్టవిష్టు సమస్థుండు గాఁడు; లేని
గొప్పఁ జెప్పంగలేఁడు, లేకున్న దేహి
యనుచు యాచింపనేరఁ; డెట్లుబ్బు సిరి, య
మాయికుండగు నట్టి బ్రాహ్మణున కపుడు? 6

ఆ. "ఆలు తలనున్నాడు నాలుక యగుచుండు;
జాయ పడక నుడుల జాయఁ దిరుగు;
దార కూర్పుపూలదారమై, కలియును
దార పాలఁ బంచదారపోలె." 7

ద్వి. అను నుడుల్ వీడని యర్థంబునట్ల
చని మను నాసోమశర్మ యర్థాంగి. 8

ఆ. ఇంతిగాన యామె యిలు దిద్దితీర్చెడు;
పొందు విందుసేయు పొలఁతిగాన;
ఒకనిఁ జూడ వెఱచు నుగ్మలి గావున;
మగువ గాన తావి నెగడుచుండు. 9

క. కడచంటిని, నెడచంటిని
కుడియెడమల కొంగు పట్టుకొని పైఁబడుచున్
మెడకాళ్లఁజుట్టు బిడ్డల
కడు నోరిమి సాకు నామె గంపెం పైనన్. 10

ఆ. పాయ విప్పి కింకఁ బాయఁగఁ జేయదు;
కొంగు దరికిఁ జేర్చి గుర్తించు;
పోరు పెట్టుచుండ నే కేకినో యామె
యూరడించు పిల్ల లొక్కనటుల. 11

ఉ. ఆకలిగాని కంపములయం దొకరానిని కోరికంబుటే నా
నాకలపాటు లేక తినునంతకు మిక్కిలి యోర్మితో మొకన్
ఏకడనైన నొక్క మెతు కెంగిలిఁ గానక యుండునట్లుగా
నా కులపాలికామణియు నన్నపుఁ బిల్లలకెల్లఁ బెట్టుచున్.

సీ. కడిచేసి తినఁగ మాఱడుగ నేర్చినచోట
నెంతంత వలయు నంతంత పెట్టు;
కడిచేయఁ దినఁగ మాఱడగ నేరనిచోట
కడుమెత్తమెత్తగాఁ గలిపిపెట్టు;
కడి చిన్నదైన మ్రింగగ లేనిచోటుల
జాలుజాలుగ పెక్కుసార్లు పెట్టు;
కడు కింక పెట్టి యాఁకలి గల్గుచోటుల
ముద్దుసేయుచు గోరుముద్ద పెట్టు;
అడుగఁ బెట్టునుగాని చీకాకుపడదు;
అడలఁజేయదు; పిల్లలు కడుపునిండ

కడుప చే కాలు మూఁతియు గడిగి మేన
తడియు లేకుండ కొంగున తుడుచు నామె. 13

గీ. ఇంట నున్నను లేకున్న నెట్టులెటులొ
యోరిమిని గల్గి లేమి పై కుబుకనీక
జరపునేగాని తన కెంత జనవునైన
నిరుగుపొరుగులకేఁ గడాఁ యింటియాలు. 14

గీ. సత్త్వ, నావయు నగుచు నున్నట్టి బుడుత
లెల్ల నంతంత నెదుగుచు నేపుమీఱి
కొడుకులును గూతులును నీడువడయ, నింటి
నాయతియుఁ గూడ చాలనిదయ్యె నపుడు. 15

గీ. ముద్దు ముచ్చటఁ దీర్పంగ మొదలె లేమి,
పిల్లలకు పెల్లుగానైనఁ బెట్టలేమి
నోర్మి నిల్లాలు నిమిడించు నుమ్మలిక్తనుఁ
జూచి కడు దుఃఖ యగుచుండు సోమశర్మ. 16

ఉ. వెంకటి నిండుటాలు కను వెంగయితోఁపగ, బిడ్డలెల్ల వే
రాఁకలిచిచ్చునం దవిలి యల్లన నల్లన నిల్వ, లేమి య
త్తాఁకలఁ బెట్టె నేమెయిని నాఁడిదియే తను చుట్టుముట్టఁగా
మాఁకటి వెల్లితోఁ దెగియె గొబ్బున బాపని తెంపుతీవియల్.

గీ. తట్టు ముట్టాడునట్టి పేదఱిమి గలుగు
నింట నెట్లున్న వేగున నేఁగి యాతఁ
డనుదినమ్మును కోనేటి నంచనీట
స్నానసంధ్యాదిముఖ్య కృత్యములఁదీర్చి

మృడుని గుడికేఁగి వలఁగొని మ్రొక్కుచుండు. 18

సీ. అరచందురుని గేరు నలికంబునందున
నెరవైన ముత్తియనీటిరేక
ఎడమ బుజాన పట్టెఁడు జన్నిదంబులు
నలుతను మేల్ రుద్రాక్షమాల
కటిదేశమున పింజెకట్ల గిలించిన
నీడ నారించిన నీరుకావి
కుడిబుజంబున చేతి తడి యంగవస్త్రంబు
డాకేల చిన్నితాటాకు గొడుగు
చంక పంచాంగమును రాగి సంబెళయును
నలర నీరెండ ప్రొద్దున నాతఁ డేగు
యాయవారంబునకు నగ్రహారమందు
"తేపకడ దోఁచు భానునిరూపుగాఁగ." 19

క. ఊరిచెఱువునకు నుత్తర
తీరంబున నప్పమంత్రి ధామము తనరుఁ
మేరువుపూసఁగ నది పెం
పారెడు గృహములకు నగ్రహారమునందున్. 20

ఆ నింటగాఁగ మ్రుగ్గు లింటిముంగలియందు
గుమ్మములను పసుపుకుంకుమంబు
పచ్చతోరణములు, పాలగచ్చుటరంగు
లెసగు నప్పమంత్రి యింటి కపుడు. 21

ఆ. వె. సోమశర్మ వచ్చి, సూటిగ వాకిలి

మిం చు ప ద్దె

గడచి, దేహారంబు గడప నిలిచి
నైపదీక్షతోడ శంభుపూజావస
రైకశీలు మంత్రియప్పుఁ జూచె. 22

శా. దంభాచారముగాక, నిక్కముగ పట్కాలంబు ధ్యాన
క్రియన్, కంఠంబై పదునాలు పూజలను చొక్కన్ ముద్ర
సాంగుండునై,యంభోజంబుల బిల్వపత్రికలుహారానీకముం
గూర్చుచున్, శంభుం గొల్చెడు నప్పమంత్రి శివపంచబ్రహ
మంత్రంబులన్. 23

ఆ. వె. అప్పమంత్రిభార్య యన్నమ యతని న
ల్లంత గాంచి, మిగుల యాదరమున
"ఈదినమున మీరు నిచ్చట శివపూజ"
అనుచుఁ దెలిపి చనియె నంతలోన. 24

ఆ. వె. దీక్ష ముగిసినంత ధీయుతుం డప్పన
మంత్రి, సోమశర్మ మనసులోని
కలఁత నెఱిఁగి మిగుల గారవించుచు నిట్లు
లొప్పుమీఱ మితహితోక్తి ననియె. 25

మ. ప్రతిసిం గానని శాంతతం గలిగి యార్తత్రాతయై, యింగిత
జ్ఞత, గంభీరత, సత్త్వసంపదను, దుర్గారక్షణ న్మించి, భూ
భృతపూజం గొను దానకుంజరుని ప్రాపుం బొంద నీలేమి ని
ర్గతియా, నమ్మహదాశ్రయమ్మొక బెకర్తవ్యంబుసుమ్మీ సఖా!

గీ. పురుషకారంబు మడిసేయు, పొల్లువోని
దైవబీజంబు నాఁటు నత్తఱిని; యపుడె

ఏచి వెదవెట్టఁ బండి యభీష్టఫలము
ప్రకటముగ నిచ్చు కర్మవాటికున కెందు. 27

మ. ఫలముం బొందఁగఁజేయు దైవము మనోవాక్కాయకర్మం
బులన్, కలుష[illegible] లోకమ్ము నేస్వ[illegible], ధర్మం బద్ధముం
[illegible] కార్యములు [illegible]ంజేయునో
వా[illegible] [illegible] సత్య[illegible] [illegible]వాక్యం బొప్పు
సత్యంబునై. 28

ఉ. చాతకపక్షి [illegible] [illegible] ఎంతో [illegible]
[illegible] జేసి [illegible] జలము [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] మహాశ్రయం బిలన్.29

క. పారేతీరం బగు సం
సారాంబుధిఁ గడవఁదరమె చదువునికైనన్
దారాసుతపోషణకును
దారాశయు వానిఁ జేరుదారినిఁ గనుమా! 30

క. ఈవిధి మహదాశ్రయమును
నేవిధముననైనఁ బొంది యీమొద్దడి నిన్
వే వీడునట్లు జతనము
తీవరముగఁ జేయు; మవల దేవుఁడు లేఁడే? 32

మంజరి. అని చెప్పుచుండెడియంతలోపల నె
ఓయిరం బంతయు నాయితం బయ్యె
నన విని నల్లింటి కప్పన యేఁగె

మంచుపల్లె

చేపట్టు గావించి, చిగురరంటాకు
నడిమి యీనియ పుచ్చి యొడికంబుగాఁగ
పత్రభోజనములు పరగ వడ్డింప
పాత్రభోజనముగా భరిత భోజనము
నప్పనమంత్రికి నమరఁగా నంత
శివమహాసంకల్పసిద్ధిగా నతఁడు
నాపోశనము లిచ్చి యందరు నపుడు
'శాంతి'ని పఠియింప సజ్జలింగముకు
నైవేద్య మొసఁగి యంతటితోడ నపుడు
పాబంతితోడ భోజనములు దీర్చె. 32

ఉ. వేచిన కందిపప్పు నునువెన్నెలబోలినయన్న మప్పుడే
కాచిన యాలనేయి, కలగాయలఁ గూర్చిన ధప్పళంబులన్
వాచవి పచ్చడుల్ పొగపు వైచినకూరలు, నిండుచంద్రుతో
డూచగలట్టి క్రొంబెరుగుతోడను నప్పన పెట్టు నిచ్చలున్.

ఉ. ఉప్పును, చేదు, తీపు పులు పొజ్జయును న్నొగరైనచాలుగా
గుప్పలు గూరలైన యులుపుం జళుకారెడు పప్పుప్రాలునున్
లప్పలతోడ క్రొంబెరుగులం జిలువాలను, కమ్మ నేతులన్
అప్పన పెట్టుచో నరవయా మెత సామెత పొల్లువోవదే? 34

ఉ. చెప్పఁడు కాని మాట చెవిచేఁ దగుదానినకాని, భక్తిమై
వప్పఁడు నొక్కపూట తనుదక్కిన వేలుపుపూజ; నీవి చే
త్రిప్పఁడు నొక్కనాఁటు; నరుదెంచినయర్థులు లెక్కమించినన్
అప్పన పెట్టుచో నరవయా మెత సామెత పొల్లువోవదే? 35

మంజరి. అప్పమంత్రియు భోజనానంతరమున
కొలువుసావడి నిష్టగోష్ఠిమై నిలిచి
మానితరీతి తమ్ములములతోడ
దక్షిణ లిచ్చి యుండఁజేఁ దన్నె నంత 36

గీ. ఒంటిగా నుండు నప్పనయొద్ద తనకు
లేమి యుంటేని తెలుపంగ లేదు శర్మ;
ఇంగితజ్ఞుండు నైన మనీషి గాన
నప్పనయు నాతనికి నిట్టు లనుచు ననిపె. 37

క. వాకున మనమునఁ జేఁతల
నేకుఁడవై దాని నాశ్రయింపుము దానన్
చేకూరు సిరులు నీకు మ
ఱాకుము మహాదాశ్రయము తెఱంగది సుమ్మీ! 38

గీ. ఆలుమగ లిర్వురైనను నన్ని యెడల
నొక్క మెలఁకువ నడకువ నొనరు టొప్పు;
కనులు రెండైన చూపు లొక్కటనె దాఁకు
కండ్లు రెండైన నిరుసు నొక్కటనె జుట్టు. 39
అనెడు సూక్తులు సార్థక మైనయట్టు
లప్పనయు నన్నమాదేవి యొప్పుచుండ్రు.

క. అప్పనఁగ నన్న మనఁగా
నెప్పుడు వలసినను నప్పు డిడి తా రొకమై
దప్పక మెలఁగుట వారల
కప్పన యన్నమయు నాఁగ సార్థక మయ్యెన్. 40

మించుకత్తి

చ. అనుకనుషాత్రవాన వరహాస్తిని, గౌరిపవారవింవచి
త్రిని, నిఖిలౌఘశంఖని, సుధీనుతుఁ డప్పన హృత్సరోజప
క్తిని యాన భక్తతోడ నిలువేర్చుచు నన్నమదేవి దంపతీ
జనముల దేవి దేవరయు జానగునట్లు చరించు నిచ్చలున్. 41

గీ. గుడి, చెఱువు, తోఁట, నల్లిల్లు కొడుకు నిధియు
కృతియు నాఁ సప్తసంతతిఁ గూర్చె నప్ప
మంత్రి యిచ్చె ప్రబంధలు మాన్యులైన
సత్కవులకెల్ల వేమాన్ల సకటుపముల. 42

గీ. భోగియయ్యును సంతతత్యాగి యగుట
రాగి యయ్యును నిత్యవిరాగి యగుట
యోగి యాతఁడు సంసారయుక్తుఁడైన
ఆస్తికాబుద్ధి లేనట్టి యప్పమంత్రి 43

క. అడుగఁడు; లేదనఁ; డర్థుల
కడ, కార్యముసన్ని, వేలు గవ్వఁగఁ జూడన్
వడుగుల, గొడుగులు, తొడుగులు
మడుగులు వడుగులకు నప్పమంత్రి యొసంగున్. 44

క. ఆ కులపతి నాకుల నా
నాకులపాలికల నెల్ల నయముగఁ దనుపున్
ఆకులు పోఁకలు రూకలు
కోకలు రైకలును పసుపుకుంకుమ నిడుచున్. 45

క. మంతురుల నప్పనయు సీ
మంతిరులం దతనిమాలు నన్నమయును దా

రెంతయు సౌఖ్యం బుండిన
చింత యొకటి వారియెదల చిరమై యుండున్. 46

ఆ అప్పమంత్రి పిల్లలందఱిలోనను
నన్నతోడఁ బుట్టినట్టి యాఁడు
పడుచు; ఆమె పేరు పార్వతి జనముద్దు
గాఁగఁ బెరిగె పెంపుగారవమున. 47

ఆ. ఈడు, జోడు చూచి, యిల్లువాకిలి చూచి
చుఱుకుఁదనపు మేలి తెఱఁగుచూచి
అయిన యింటివాని కప్పనపెగ్గడ
పెద్దకూఁతు నిచ్చి పెండ్లి చేసె. 48

ఆ. పెండ్లియైనవెనుక పెక్కుదినంబులు
గాకమున్నె వరుఁడు కాశి కేఁగె
స్నాతకమునయందుఁ దా కాశి కేఁగెడు
తీరు నిజ మటంచు తెలియఁజెప్ప. 49

గీ. గడచె నేఁడాది యింకను కాశి కేఁగి
యల్లుఁ డింటికి నేల రాఁడయ్యె ననుచు
తల్లడిల్లిరి పార్వతి తల్లిదండ్రి
పార్వతినిఁ గూర్చి వేఱ చెప్పంగ నేల ? 50

గీ. దివములును రేలు వారముల్ తిథులు పక్ష
మాసముల నింకొకేఁడాది మగిడిపోయె;
ఆడుపడు చింట; అల్లుని జాడ లేదు
ఏమి కానున్నదో ముందు నెవరి కెఱుక ? 51

పిం చు వ ల్లై

చ. ఎసగిన మేనితీవ నవలెత్తుచుఁ దావుల నించునట్లుగన్
పొసగిన సిరిగొనెనవు పుచ్చిన వెల్గెడు నద్దమట్టులన్
పసిమిమెఱుంగులం జిలుకు బంగరునీ రొలికించినట్టులన్
మిసమిసలాడు జవ్వనము మేకొనె కాంతకు నంతకంతకున్

గీ. పండువెన్నెల వెలఁజల్లు ప్రాయమందు
తాళిఁగట్టినమగఁడట్టి తరలిపోయె;
చందురునివంటి మగఁడెందొ చనియె నేని
కలికి బ్రదుకెల్ల చీకటి గాకయున్నె 53.

గీ. దూరమున కేఁగుఁగొలఁదిని తోఁచు మగుడు
దగ్గఱఁగఁ జేరుకొలఁదిని తగ్గుచుండు
జగమునం దెచ్చటను గనఁ జనని వింత
యగ్గి రాజుచు నుండె నాయతివ మదిని. 54.

ఉ. వెగ్గలమైన వింత వెఱవేఁకి సెగల్ రగులంగ లోననే
మ్రగ్గెడుగానిఁ దా చలువమందులు దెమ్మన దేరినైననన్
బిగ్గరగాఁగఁ జెఱ పతి బెలుదనంబున నక్కినక్కి తా
నెగ్గతమైనచోట గుణియించుచు నుండు మనోరథార్థముల్.

ఉ. త్రోపుడు లాడునట్టి నును పొంతరసిగ్గులచే నెడందలోఁ
దేపకుఁ దేప కొక్కెమయి దీకొనునట్టి తలంపు వెల్లిదా
నాపగ లేదు; ప్రూపవయసైన తలంపులలోని తీపులన్
జూపఁగ లేదు; పెన్వలపుసోఁకును దాపఁగ లేదు నిచ్చలున్ 56

గీ. జగములో నగ్గిదగ్గఱఁ జనెడుదాని
కాల్చు, దూరాన నున్నచో కాల్ప లేదు;

దూరమున నున్న హృదయవస్తువును గూడ
మన్మథాగ్ని దహించెడు మాయ యేమొ? 57

గీ. సాజముగ రోగ మొకట నౌషధము నొకట
గలుగుచుండును; చిత్రమా చెలువలందు
వలపు వెరవేకి గలిగించువారు వారె
దానిఁ దగ్గింపఁగా నౌషధంబు వారె. 58

ఆ. ఎదురుచూచుచుండి రిన్నాళ్లు నన్నాళ్లు
ననక నెల్లవారి నడుగుచుండ్రి
వచ్చుజాడ లేక వెచ్చుచు తలిదండ్రి
పెక్కు దైవములకు మ్రొక్కుకొనిరి 59

ఆ. శకునపక్షిగాని, స్వరవేది, చేవ్రాలఁ
జెప్పువాని ప్రశ్నఁ జెప్పువాని
అయిన కానివార లందఱ నడిగిరి
ఎవరివలననైన నేమి యనుచు. 60

గీ. కన్యజాతక మెట్టిదో కాని పెండ్లి
యైనమిథునత్వసౌభాగ్య మంద లేదు;
మిథునరాశి నొకప్పుడు మెలఁగకయు న
వగ్రహంబునుఁ జేసె నవగ్రహములు. 61

ఆ. మగనిపేరుఁ జెప్పుమా యని మోదుగు
రెమ్మఁబట్టి కూర్మి కొమ్మ లెల్ల
మెల్లమెల్లఁ దాకు మేలంబు లన్నవ
లాకు స్వప్నమందు రాకలయ్యె. 62

మించుపద్దె

గీ. గజపతిక్షితిపతుఁ డేలు కాలమందు
వెల్లి ముంచు తురుష్కుల వెల్లి వచ్చె;
విడిచె నీయగ్రహారంబు వెలిపాలమున
నాయకుం డైన యొద్దసేనాని యొకఁడు. 63

గీ. ఎవరివలన నెఱింగెనో యెఱుఁగరాదు;
ఎప్పుడు తనకంటఁబడియెనో యెఱుఁగరాదు;
ఏమి మేలొకో, కీడొకో, యెఱుఁగరాదు;
మన్నెసేనాని యామెపై మరులు గొనియె. 64

గీ లక్షణంబుగ నున్న బాలికినిఁ జూచి
మించుబలిమిని జాను హరించఁదలఁచె;
బలిమి తనదంచు గర్వసంభరితుఁ డగుచు
దణిరము మలకలకునుఁ ద్రొక్కఁదలఁచె నపుడు. 64

గీ. మగఁడు నెడలేమి వే.డిలో రగులుచుండ
వలచె తన్నొక్కఁడను నట్టివార్త వచ్చి
ఎదను సురివెట్టి కలఁచుచు నెఱియఁజేసె
సురలు పుంటిని నెరవిన యుప్పుఁబోలె. 66

గీ. ఏక్షణమునైన తనమగఁ డేఁగుదెంచు
నాసయనుజ్యోతి యొకటియ యామె బ్రదుకు
దారి వెలిగించుచుండెను; ధీరమతిని
వలపుటపసడి రాకుండ మెలఁగునామె. 67

గీ. అంత నొకగాలి కబురుచే నంత యామె
యాస యనుజ్యోతి యప్పుడ యాఱిపోయె

నాఁటినుండియు నెద నేమి నాఁటుకొనెనొ
నోటమాటయు లేకుండు, నీటుపక్కె. 68

ఆ. మూఁగవోలె నింటి మూలమూలలలోన
నొదిగియుండు, మిగుల బెదరుచుండు
బెదరుకోఁడ మిగుల బెంగయు మెండయ్యె
కన్నువొంద నొక్క గడియయామె. 69

ఆ. ఎప్పు డెవరికలన నేకీడు మూఁడునో
యంచు కుఁదిఁకుంది యామె యంత
పేర్మి పోఁగు బిగిగఁ బెనిచిన బ్రదుకను
కడిది త్రాడు త్రుటిని పుడుకఁదలఁచె 70

క. ఓకమిని నింతకాలము
హోరాత్రుల గడప నామె కునికి బరువుగాఁ
ఊరెల్ల మాటుమణిగిన
నోరాత్రిని మేనుఁదొఱగ నుద్యమ సేసెన్. 71

ఆ. ఇంటిపెరటివెనుక నేతాము నూతికి
ప్రక్క కాలిబడనుఁబట్టి యామె
మలకసేన విడియు బాలమున కంటిన
కళ్లమునకుఁ జేరె కడిమిమీఱ 72

గీ. కటికచీకటి, అరరేయి, కాలిదారి
బ్రదుకువాఁడిమి నెఱుఁగనిపడఁతి యొంటి
నెట్టు లిలువీడి యేఁగెనో యెఱుఁగరాదు.
కంటివెలుఁగయి, యొడలికి కవచమగుచు

వేల్పుఁ గాంబోలు ముందఱ వెడలినాఁడు. 73

ఆ. వె. చుట్టు వెంట్లుపెట్టి మూపుఱ కొకగడ్డి
మేటువాఁగ; లోన మేనితోడ
నుండి చిచ్చు నొకటనుం డరికొల్పెను
ఎట్టిగుండెదిటవొ యెఱుఁగగలమె ? 74

ఉ. నెట్టికపీల క్రొంబసిమి నిగ్గులువేలెడు నెమ్మొగంబునన్
బెట్టినబొట్టుతో, ముడియఁబెట్టిన క్రమ్ముడితోడ మైబిగం
గట్టినచీరె, గుత్తమగు కంచెలతోడను చిచ్చుఁజొచ్చె నీ
పుట్టిన మానభంగమును బొందుటకన్నను చావెమేలునాన్.

గీ. భర్తనాడట నాఁడు సైపకయ కాదె
అల్లపతి మున్న యోగాగ్నియందు సుడిసె
భర్త లేకుంట పైమాన భంగ మగుట
కోర్వ కీపతి యగ్గిలో నురికె నేఁడు. 76

గీ తొలుత తనకడనుండియే చెలువ వెడలె
గాన కంచెలఁదక్క యాకన్నెరూప
మెల్లలోఁ గొనె, శుచి, లోకమెల్లఁ దెలియ
నామె హృదయశుచిత్వమర్యాద గరిమ. 77

గీ. ఆస్థలమునందు గుండము నమరుచుండు
గుండమును చుట్టుగా నొకక్రొత్తదైన
యూరు వెలసెను; ఈకథ కొప్పునటుల
నదియు కంచిలి యనుపేర నలరుచుండు. 78

క. కావున మహదాశ్రయమును
నేవిధమునైన పొందు మీవను నుడి సం
భావించి సోమశర్మయు
నావఁ దిన్నమాడ్కి లోన నలమటఁ జెందున్. 1

ఆ. అతఁడు పిన్ననాఁడె పితను గోల్పోయిన
కతన యొండువిద్యఁ గాంచలేదు
వడుగునాఁటిమాట వ్యక్తంబుగాకుండ
నాయవారవృత్తి నధిగమించె. 2

మ. కవితాధోరణి లేదు, సంస్కృతము శ్లోకంబేని స్పష్టంబుగా
వివరించంగలశక్తి చాల దిఁక దీపించంగ నాశీస్సు బు
క్కవగాహంబుననుండఁబోదు మృదువాక్యంబేనిపల్కంగ రా
దువదాన్యాశ్రయ మెట్లుజిక్కు తలక్రిందుం జేసి యోచించినన్

మ. నటుఁడైనన్, కవియైన, గాయకుఁడునైనన్ హాస్యకాఁడైన యు
త్కటతర్కేతరవాదకుం డయినగాకన్ రాజసన్మాన మొ
క్కటఁ బొందంగ సమర్థుఁ డెట్లగును చంకం జీర్ణపంచాంగసం
పుటముం జేతిని చెంబు వాల్చు జడవిప్రుం డెంతగాఁ జూచినన్.

గీ. ఏమిసేయుటకును దోచ కిరుగుపొరుగు
నెదురుగా నున్న పెద్దల కిందఱకును
అప్పనామాత్యుఁ డాడినయట్టిదెల్ల
పూసగ్రుచ్చినరీతిని పొసగఁజెప్పె. 5

ఆ. దానకుంజరుండు దానకుంజరమన
గజముపేళ్లు గాన గజము నొకట

మించు పద్దై

నాశ్రయింప నీకు సఖలసంపద లబ్బు
ననుచు నొక్కవృక్ష మపుడు చెప్పె. 6

గీ. జంతువులను మహీయమై చనెడుకరిని
నాశ్రయించుటయే మహదాశ్రయంబు
అనుచు తనకేమొ యందఱికన్న తెలివి
గలుగునటు లిట్టు లటువనాడి పలికె నొకఁడు. 7

గీ. జంతువులను మహీయమై చనుచెగాక
కర మొకటికల్గు నాశ్చర్యకరముగాగ
హస్తిదానంబు సేయు, విహస్తుఁ డేమి
చేయు, హస్తిని గొలుమని చెప్పె, నొకఁడు. 8

ఆ. రెండుకాళ్లుగలుగు బంటలకన్నను
నాల్గుకాళ్లపసివి నాడె మెఱుఁగు
ఐదుకాళ్లజంతు వంతకంటెను మేలు
కొలువుమేను గనుచు పలికె నొకఁడు 9

గీ. అష్టసంఖ్యాప్తి గణనీయమైనకతన
అష్టవిధభోగభాగ్యంబు లందఁజేయు
కష్టమను కోశ; ఆశ్రయింగమ్ము కరికి
నష్ట మేమని యనె యొక యష్టకుండు. 10

గీ. నరులకును వానరులకుఁ గుంజరములకును
నేకరీతిగనుండు మస్తిష్క మనుచు
చెప్పగా వింటి నొకమాట చిన్ననాఁట
తథ్యమని యనుభవుం డగుదశమి పలికె. 11

మించు నదై.

గీ. స్వల్పమే యబ్బ నరులను నాశ్రయింప
ఏకడను వానరంబు స్వాధీన మగునె
అందలము నెక్కుసిరి నిచ్చు నంతలోన
కుంజరుని గొలువు మనుచు నొక్కండు చెప్పె. 12

ఆ. వె. నిజము చెప్పుచుంటి నీదుసంగతియెల్ల
యెఱుకగలఁడుగాన నిట్టిరీతి
యప్పమంత్రి! చెప్పె నట్టుల నొకదాని
నాశ్రయింపు మనుచు ననియె నొకఁడు. 13

మ. నరులంగాంచుచునాశ్రయించుచను బిచ్చంబెద్దయున్నాక, నె
వ్వరిగుమ్మమ్మునఁ గుంకుమం బసుపునొప్పం దోరణాల్గట్టి యుం
తురు వారిండ్లకుఁబోయి వేఁడెదను గేస్తుంగాని యాయర్థిముం
దరుగుం బెద్దమ పానకంబు పుడకై యాచించుచో సద్దమై.

ఉ. వానరజాతి చెల్మి ధనవంతుఁడు నయ్యెను రాముఁ డట్టిచే
వానరనాథుఁడౌ దశరథాత్మజు కబ్బినయబ్బుఁగాక, ఆ
వానరమైన నెంతయు నవారితరీతిని చంచలాత్ములే
వానరచేష్ట లింకఁ గొలువంగలఁ డెట్టు నభీప్సితమ్ముకై. 15

గీ. నరుల గొలువంగ లేఁడు, వానరులనేని
చేరి యాచించి సుఖపడ నేరఁ డంత
యస్పయామాత్యుఁ డాడినయటులదాన
కుంజరుని యాశ్రయింప చేకొనియె శర్మ. 16

ఆ. ముగురురాయలందు మూఁడవవాఁడైన
గజపతీంద్రు నేనుగలు వసించు

తోఁటలోన నొక్కఁడే తోరంపుదానిని
నాశ్రయించు నాతఁ డన్వహంబు. 17

సీ. ఆయవారమునకు ముందు నచటి కేఁగి
తిథియు వారంబు నక్షత్రవిధులఁ దెలిపి
యోగకరణంబులును విశేషోపరాగ
కర్మకాండను గూడ నేకరువుపెట్టు. 18

గీ. ఎంతకాలమొ యిట్టు లాశ్రయించుచున్న
నింత గాన్పింపలే దిసుమంతయైన
పసువు జనియింపఁ బోడఁగ నవ్విప్రునకును
నైన పీడంగలేఁ డట్టి యాశ్రయంబు. 19

ఉ. అంతయొ యింతయో మెవసునందున తెల్వియగల్గెనేని యీ
వింత తెలుంగు టాశ్రయపువేదన గొందురె ప్రాణికోటి న
త్యంతపమున్నతస్థితిని నందు మనుష్యులవీడి కోతులన్
జంతుల నాశ్రయింతురటె సంచలబుద్ధిని నెట్టిఛాందసుల్. 20

ఉ. పూనికతోడ నాతఁ డొకప్రార్థనుఁ బాయక నావటమ్ములో
నేసిక నాశ్రయింప తనకెందును లాభము లేకపోవఁగా
నేసిక నాశ్రయింప తుద కింతయు నాశ్రమ మిట్లుగా గజ
స్నానమువోలె నెంతయు వృథాగతినయ్యెనటంచు నెంచెడిన్.

గీ. ఒక్కనాఁ డంత పెన్మద మెక్కి గజము
కాలిగొలుసుల భూమి నగల్చి త్రెంచి
గీఁక పెట్టుచు నెవ్వరి నాఁకఁగొనక
రేయి జరియించె; తెలవాఱ రివ్వు మనుచు. 22

గీ. ఎఱికలు గలట్టికొండనా నెపక మెసగ
ప్రేళ్లతోఁ జెట్లఁగొమ్ములఁ ద్రెళ్లఁజేసి
పెళ్లుపెళ్లున కొమ్మల విఱచి యిండ్ల
కంభములు గోడలను నెల్లఁ గలయ నూఁకి
ఫళ్లుఫళ్లున పైకప్పుపెల్లఁద్రోచి
పఱచివచ్చెను ప్రజలపై భద్రగజము. 22

ఆ. అగ్రహారమంత హల్లోహలంబయి
తల్లడిల్లెనేను గల్లరికిని
పాఱఁ డొక్కఁడొక్క పరువున బాఱుచు
రాజుగారి కెఱుఁగరాఁగఁ జెప్పె. 24

గీ. గజపతియు దెలిసినంత తత్క్షణమె దానిఁ
బట్టగా మావటీలను భటుల నంపె
సంభ్రమముతోడ వార లచ్చటకువచ్చి
కట్టఁగాఁ బట్టఁగా లేక యట్టె యుండ్రి. 25

ఆ. రోజురోజు తా నరుగు నట్లు బాపఁడు
పోవుచుండ ; "నేఁడుపోవ నీకు
ప్రాణహానిగలుగు నాలుబిడ్డలఁ జూడు"
మనుచు నచటివార లడ్డుపడఁగ. 26

గీ. వినియు విననట్లు వెడలెడు విప్రుఁ జూచి
"ఇంతకును మేముచేసెడి దేమి నీదు
కర్మ మెట్లున్న నట్లగు బొమ్ముపొమ్మ"
టన్న బాపఁడు వడివడి యరిగి ముందు. 27

పెంచుకత్తె

సీ. నియతమౌ స్నానమందు నేనికను గాంచ
లేక యొకకొంతదవ్వున భీకరముగ
నెదురుపడువాని యెవరును బెదరులేక
నెదురుకొనె బ్రాహ్మణుడు దరి యెద నటంచు. 28

గీ. బ్రాహ్మణుని చూచెనో లేకో భద్రగజము
రోషభీషణ మైనట్టి రూపు మడచి
సహజగంభీరరీతి ప్రసన్న మగుచు
నక్కె గిట్టున దిగుచు నతిరయమున. 29

ఆ. వె. ప్రతిదినంబు తనకు పంచాంగమును జెప్పు
నట్టిచోటి నమ్ర మగుచు నిలిచె
బాపడంతట జెప్పె పంచాంగమును చెప్పి
నంతసేపు నేను గట్లయుండె. 30

ఆ. అనియె యెదనుగాగ నాజేని భటులెల్ల
భద్రగజముగట్టి పట్టువడియె
మొదలతోక మడచి మూలమూలలహాలు
పిరికిబంట్లు కిరియ వెరవుగాన. 31

ఆ. వె అడ్డమాక లేక యౌద్ధత్యమును జూపు
నట్టివాని నెవరు పట్టలేరు
శాంతవృత్తి నుండుసాదులపేదల
నెవిరి పట్ట వీరు లెల్లవారు 32

ఆ ఉత్కృతునకలైన పెక్కురుబంట్లచే
పట్టుపడనియట్టి భద్రగజము

"బడుగు బాపనాఁడు గడియలోఁ బట్టెను
చిత్ర" మంచు జనులు చెప్ప, రాజు. 33

గీ సోమశర్మను బిలిపించి నేను మఱిగి
పల్లె కాపద లేక కాపాడితంచు
సంస్తుతింపఁగ ప్రాకృతజనునియట్లు
యుక్తగతి మాని యిట్లు ప్రత్యుత్తరించె 34

ఆ. అప్పమంత్రి యాడినట్టులఁ జేసితి
నంత కాని యెఱుఁగ నన్యమయ్య
అనుచుఁ జెప్ప; నప్పనను బిల్వఁబంపఁగా
రాజు పనుప నతడు వ్రాలె నచట. 35

ఆ. నిజము సోమశర్మ నిష్పచ్చరంబున
దోఁగుచుండ నాకుఁ దోచినట్లు
చెప్ప, పట్టుఁదలను చెప్పినదాని, దే
వుని దలంచి చేయుచుండె నితఁడు. 36

గీ. గజపతులు మీరు గాన మీగజమె గాన
ఎంతయో యోరిమిని నాశ్రయింపఁ జూచి
నితనిలేమినిఁ బోగొట్ట నెంచి తమదు
పాదసన్నిధిఁ జేర్చె నవేదవాని. 37

ఆ. అనుచు నప్పమంత్రి యాడిన నాపల్లె
సోమశర్మకీయఁ జూచె రాజు
అప్పమంత్రి కాదె యంతయుఁ జేసె నా
చేత యేమటంచు చెప్పె నతఁడు. 38

గీ. గజపతియు బాపని యమాయికత్వమునకు
నెంతయును జాలినొందుచు నిట్టు లనియె
ఇచ్చెదను పల్లె యప్పన కిపుడె, దాన
నెంత కావలెనో గ్రహియింపుమయ్య. 39

ఆ. అనుచు నప్పమంత్రి కప్పుడా యాపల్లె
ధారవోసె, రాజు దత్తమైన
దాని నప్పమంత్రి దగ్గఱ సగబాలు
ప్రీతి శర్మ దా పరిగ్రహించె. 40

గీ. తనకృతజ్ఞత మంత్రి యప్పనకుఁ దెలుప
శర్మ యాపల్లె నెల్లను శాశ్వతముగ
నకరముగ నూఱుగడపగా నప్పయాగ్ర
హారమనఁ జేసె నాచంద్రతారకముగ. 41

గీ. ఏనుఁగును నాశ్రయించి దా నింతసిరిని
బొందె గావున గజపతి భూమివిభుఁడు
ఏను గెక్కించి కటక మూరేఁగఁ జేసి
సాగనంపెను తన్నిజస్థానమునకు. 42

ద్వి. పాలుపొంగినయట్లు బాపనియింట
శ్రీలుపొంగెను యశశ్రీ నిండుకొనియె
సరిదీని విని, చెప్ప, చదివిన వ్రాయ
కరుణించు శివుఁడు మంగళమహాశ్రీలు. 43


Sri Rama Press,
Madras.